


సొంత నిధులతో అభివృద్ధికి సహకరిస్తా

ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

మంగళవారం | 16 డిసెంబరు , 2025 | పేజీలు : 06

# ఎన్నికలల్లో రూ.'లక్ష'ణంగా ఖర్చు

### పైసలు పోయే.. ఫలితం లేకపాయే

### పంచిందెంత... వచ్చిందెంత....

### 'పంచాయతీ' ఎన్నికల ఫలితాలపై పరాజితుల పోస్ట్‌మార్టం

### తొలి, మలి విడతల్లో అనధికారిక ఖర్చు వందల కోట్లు..



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** యాదాద్రి భువనగిరి జిల్లాలలో పల్లెపోరులో మొదటి విడత, మలి విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు ముగిశాయి. మొదటి విడతలో ఆలేరు, రాజపేట, యాదగిరిగుట్ట, ఆత్మకూర్(ఎం), బొమ్మలరామారం, తుర్కపల్లి మండలాలకు డిసెంబర్ 11న ఎన్నికల నిర్వహించారు. రెండు విడతల్లో భువనగిరి, బీబీనగర్, పోచంపల్లి, వలిగొండ, రామన్నపేట మండలాలలో ఈనెల 14వ తేదీన ఎన్నికలు నిర్వహించారు. మొదటి విడత, రెండో విడత ఎన్నికల ఫలితాలపై అభ్యర్థులు పోస్టుమార్టం చేస్తున్నారు. నోట్ల కట్టలు పాయే.. ఓట్లు రాకపాయే అంటూ ఓటమి పాలైన అభ్యర్థులు లెక్కలేస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుంచి రెండో విడత ఫలితాలు వెలువడిన ఆదివారం వరకు అభ్యర్థులు చేసిన ఖర్చు తడిసి మోపెడైంది. తొలివిడత నామినేషన్ల పర్వం నుంచి పోలింగ్, ఓట్ల లెక్కింపు నాటికి చేసిన ఖర్చు ఎంత.. వచ్చిన ఓట్లు ఎన్ని అని అభ్యర్థులు లెక్కలేస్తున్నారు. డబ్బులను లెక్క చేయకుండా ఖర్చు చేసిన వారిలో గెలిచిన వారు సంబరాల్లో మునిగిని తేలుతుండగా.. ఓడిన వారు ఎక్కడ బోల్తా కొట్టామని సమీక్షించుకుంటున్నారు.

**నమ్మకంగా వంచించారంటూ ఆవేదన...**
ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ఖర్చుకు వెనకాడ కుండ ముందుకెళ్లిన అభ్యర్థులు పరాజయభారంతో చేసిన ఖర్చును లెక్కలేస్తున్నారు. కులసంఘాల వారీగా, ఓటర్లకు పంపిణీ చేసిన డబ్బు ఓట్లను రాల్చకపోవడంతో ఏమైందనే ఆవేదనకు లోనవుతున్నారు. ఓటుకు రూ.500 నుంచి రూ.3 వేల వరకు పంపిణీ చేశారు. ఇంకా కులసంఘాలకు, యువజన సంఘాలకు, సన్నిహితులకు మందుపార్టీలు అదనం. మహిళా ఓటర్లకు చీరల పంపిణీ, దేవుడి లడ్డూలను పంపిణీ చేసిన అభ్యర్థులు గెలుపు అంచు వరకు వెళ్లి ఓడిపోవడం తో అవాక్కయ్యారు. నమ్మకంగా వంచించారంటూ కోవర్టు రాజకీయాలు చేసిన వారిని గుర్తించే పనిలో పడ్డారు. జిల్లాలో అన్ని గ్రామాల్లో ఎన్నికలు సవ్యంగా సాగడంతో అధికారులు ఫలితాలు ప్రక టించారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని భువనగిరి మండలంలోని పలు గ్రామాల్లో సుమారు 800 నుంచి 1200 ఓట్లు వరకు ఉన్నాయి. ఒక్కొక్క అభ్యర్థి 50 లక్షల నుంచి 70 లక్షల వరకు ఖర్చు చేసినట్లు అనాధికార సమాచారం.

**ఓట్ల ఖరీదు కోట్లు......** జిల్లాలో తొలి, మలి విడతల్లో జరిగిన ఎన్నికల్లో వందల కోట్లలలో అభ్యర్థులు ఖర్చు పెట్టారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోనే రెండు విడతల్లో దాదాపు రూ.50 కోట్లకు పైగా డబ్బును వెచ్చించినట్లు తెలుస్తోంది. గ్రామాల్లో పక్షం రోజులుగా సగటును ఒక్కో అభ్యర్థి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు అనధికారికంగా వెచ్చించారు. ఒక్కో ఊరిలో సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యులుగా పోటీ చేసిన అభ్యర్థులు కలిపి సగటున రూ.35 లక్షల వరకు ఖర్చు చేశారు. పెద్ద గ్రామాల్లో ఈ వ్యయం మరింత పెరిగింది. ఈ లెక్కన ఒక్కో ఓటు కోసం సగటున సర్పంచ్, వార్డు సభ్యుల అభ్యర్థులు రూ.3వేలకు పైగానే ఖర్చు చేసినట్లు తెలుస్తోంది. ఖర్చు చేసిన డబ్బుకు గౌరవప్రదమైన ఓట్లు రాకపోయేనని పరాజితులు కన్నీరుపెడుతున్నారు. విజయం సాధించిన అభ్యర్థులు లెక్కల జోలికి వెళ్లకుండా విజయోత్సవాల్లో ఉన్నారు. మూడో విడతలో చౌటుప్పల్, నారాయణపూర్, అడ్డగూడూరు, మోత్కూరు, గుండాల, మోటకొండూర్ ఈనెల 17వ తేదీన ఎన్నికలు నిర్వహించనున్నారు.

# పంజా విసురుతున్న చలి

### గజగజ వణికిపోతున్న జనాలు

### రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం

### జాగ్రత్తలు పాటించాలని సూచిస్తున్న వైద్య నిపుణులు



**ప్రజాపక్షం/నలగొండ టౌన్ :** రోజురోజుకీ చలి తీవ్రత పెరిగిపోతుండడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు.ఈ చలికి వృద్ధులు,చిన్నారులు వణికి పోతున్నారు.దీనికి తోడు చలిగాలులు వీచడంతో చలి తీవ్రత మరింత పెరిగింది.రాబోయే రోజుల్లో చలి మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది.జిల్లాల్లో శీతల గాలులు వీచే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు.ఈజిల్లాలలో ఆది,సోమవారాల్లో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదు అయ్యాయని పేర్కొన్నారు.ఉదయం,రాత్రి వేళల్లో పొగమంచు ఏర్పడే అవకాశం ఉందని సూచిస్తున్నారు.గత కొద్ది రోజులుగా వరసగా రాత్రిపూట ఉష్ణోగ్రతలు పది డిగ్రీల కంటే తక్కువకు పడిపోతుండటంతో ప్రజలు బెంబేలెత్తి చలికి గజ గజ పోతున్నారు.బహిరంగ ప్రాంతాలు, శివారుల్లో చలిగాలుల తీవ్రత మరింత ఎక్కువగా ఉండటంతో బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ప్రధానంగా చిన్నారులు,వృద్ధుల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.చలి తీవ్రంగా ఉండడంతో చర్మం పగుళ్లు బారడం, కండ్ల నుంచి నీళ్లు రావడం లాంటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పలు ప్రాంతాల్లో రహదారులపై మంచు దుప్పటి పరుచుకున్నట్టుగా ఉంటుంది. ఉదయం పూట రోడ్లపై మంచు కురుస్తుండటంతో ఎదురుగా వచ్చే వాహనాలు కూడా వాహనచోదకులకు కనిపించడం లేదు.ఉదయాన్నే రోడ్లపై వ్యాపారాలు నిర్వహించుకునే వారు చలికి తట్టుకోలేక కాగితాలు,చెక్కముక్కలు వేసి నిప్పు కాచుకుని ఉపశమనం పొందుతున్నారు.చలిగాలులు వీస్తున్న నేపథ్యంలో జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు.ఎలర్జీ సమస్యలున్న వారు చెవులు, ముక్కు, నోటి ద్వారా చల్లగాలి లోపలికి వెళ్లకుండా జాగ్రత్తలను పాటించాలని వైద్యులు వెల్లడిస్తున్నారు.పిల్లల నుంచి పెద్దల వరకు బయటకు వెళ్లేటప్పుడు శరీరానికి వెచ్చదనాన్ని ఇచ్చే వస్త్రలను ధరించడం మంచిదని చెబుతున్నారు. రోజురోజుకు చలి తీవ్రంగా పెరగడంతో రోజువారి కూలీలు,వ్యవసాయదారులు,పేపర్ బాయ్స్, విద్యార్థులు నానా అవస్థలు పడుతున్నారు.డిసెంబర్ నెలలోనే ఇంత చలి ఉందంటే జనవరిలో చలి మరింత పెరిగే అవకాశం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.చలి నుండి ఉపశమనం పొందేందుకు షెటర్లు,మంకీ క్యాప్,చేతిబ్లౌజులు,మఫ్లర్లు ఉపయోగించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.

# అభివృద్ధి చేసిన వారిని ఎన్నుకోవాలి

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రేపు మూడవ విడత ఎన్నికలు జరగనున్న గ్రామ పంచాయతీల సర్పంచ్‌లుగా, వార్డు సభ్యులుగా అభివృద్ధి చేసే వారిని ఎన్నుకోవాలని నీటిపారుదల శాఖ, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం హుజూర్‌నగర్‌లో కార్యకర్తలతో కలిసి మంత్రి మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వా మ్య పద్ధతిలో స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గత ప్రభుత్వ హయంలో ఎన్నికలు ప్రజాస్వామ్య పద్ధతిలో కా కుండా బిఆర్ఎస్‌కి అనుకూలంగా జరిగాయన్నారు. బిఆర్ఎస్‌కి కాంగ్రెస్‌కి మధ్య ఉన్నటువంటి వ్యత్యాసాన్ని ప్రజలు గమనిస్తున్నారన్నారు.





## వెంకటాపురం గ్రామ సర్పంచ్‌గా కమలమ్మ యాదయ్య

**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెంకటపురం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కర్నెకంటి కమలమ్మ యాదయ్యలు టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గెలుపొందారు. అనంతరం సర్పంచ్‌గా గెలుపొందిన కర్ణకంటి కమలమ్మ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తన విజయానికి సహకరించిన నాయకులు, కార్యకర్తలు గ్రామ ప్రజలు ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజల నాయకుల సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి నా శక్తి వంచన లేకుండా పని చేస్తానని ఆమె గ్రామ ప్రజలకు తెలిపారు. గ్రామ ఉపసర్పంచ్‌గా పోలేబోయిన మమతా లింగస్వామిని ఎన్నుకున్నారు.

## గ్రామ అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని పోతిరెడ్డిపల్లి గ్రామ నూతన సర్పంచ్ నాగుల సత్యనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె పహాడ్ ఎక్స్ రోడ్డు నుండి రహీంఖాన్ పేట వరకు బీటీ రోడ్డు వేయిస్తానని, కొరటికల్ రోడ్‌లోని కాజ్‌వే పూర్తి చేయిస్తానని అన్నారు. గ్రామంలో ఐదు సంవత్సరాలుగా ఉచిత మంచినీటిని అందజేస్తూ అనేక సేవా కార్యక్రమాలను నిర్వహించానని వారన్నారు.

## ఇంద్రియాలను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరించి గ్రామ ప్రజల అవసరాలను తీర్చుతూ ఆకాంక్షల మేరకు అభివృద్ధిలో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని నూతనంగా భారీ మెజారిటీతో గెలిచిన ఆ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ ధీరావత్ వెంకటేష్ నాయక్ తెలిపారు. ఆదివారం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఆయన అధికార కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిపై 240 ఓట్ల మెజారిటీతో 1003 ఓట్లు సాధించి ప్రత్యర్థుల ఎత్తులను చిత్తు చేసి విజయ పతాకాన్ని ఎగరవేశారు. మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి కి ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## ఉప సర్పంచ్‌కి సన్మానం

**ప్రజాపక్షం/భువనగిరి :** భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ ఉపసర్పంచ్‌గా చుక్కల శంకర్ యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం బిఆర్ఎస్ గ్రామశాఖ ప్రధాన కార్యదర్శి జెక్కుల చంద్రయ్య యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఘనంగా సన్మానం చేసి అభినందించారు.



# బోయిని కళపాందుని వరించిన అదృష్టం...



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** మండలంలోని మన్నెవారిపంపు గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపొందిన బోయిని కళపాందుని అదృష్టం వరించింది. గ్రామ పంచాయతీ పరిధిలో 579 ఓట్లు పొలయ్యాయి. 289 ఓట్లు బోయిని కళపాండుకి రాగా, ప్రత్యర్థి బోయిని కళమ్మకి 287 ఓట్లు వచ్చాయి. ఇందులో మూడు చెల్లని ఓట్లు ఉన్నాయి. 2 ఓట్లతో బోయిని కళపాండు విజయం సాధించింది.

**ముచ్చటగా మూడోసారి విజయం....** బోయిని కళాపాండు గత 15 ఏళ్లుగా గ్రామ సర్పంచ్‌గా పోటీలో నిలబడుతున్నారు. సర్పంచ్‌గా వారే గెలుపొందుతున్నారు. ఈ ఎన్నికల్లో కూడా పోటీలో ఉండగా రెండు ఓట్ల తేడాతో గెలుపొందా రు. దీంతో ముచ్చటగా మూడోసారి విజయం సాధించడం పట్ల ఆనందం వ్యక్తం చేస్తున్నారు. భువనగిరి మండలంలోని ఇలా వరుసగా మూడుసార్లు సర్పంచ్ గా గెలవడం వీరికే చెందింది. దీంతో మండల సర్పంచులు ఆశ్చర్యానికి గురవుతున్నారు. వరుసగా మూడుసార్లు గెలుపొంది రికార్డు క్రియేట్ చేశారు. 2013 సంవత్సరంలో జరిగిన సర్పంచ్ ఎన్నికలలో బోయిని కల గెలుపొందారు. 2019 సంవత్సరంలో జరిగిన ఎన్నికలలో బోయిని పాండు గెలుపొందారు. 2025 సంవత్సరంలో జరిగిన సర్పంచు బోయిని కళ గెలుపొందారు.

# బిసిలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రిజర్వేషన్లపై ఉన్న పరిమితిని ఎత్తివేసి బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ లింగంగౌడ్ అన్నారు. సోమవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ జరిగిన ధర్నా కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ పార్టీలు ఆడిన నాటకంలో బీసీలు బలి పశువులయ్యారని రిజర్వేషన్లకు అన్ని పార్టీలు అనుకూలమంటూనే వారు చేసే పనులు వారు చేస్తూ రిజర్వేషన్లను అడ్డుకున్నారని 42శాతం రిజర్వేషన్ ఇవ్వకుండానే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించి బీసీలను అన్యాయానికి గురిచేశాయన్నారు. ఇప్పటికైనా బీజేపీ, కాంగ్రెస్‌లో ఉన్న పార్లమెంట్ సభ్యులు రిజర్వేషన్ల కోసం పార్లమెంట్‌లో గలమెత్తాలన్నారు. లేకపోతే బీసీ ద్రోహులుగా మిగిలిపోతారని అన్నారు. కార్యక్రమంలో గూడూరు భాస్కర్, మనిమంజరి, గౌతమి, వెంకటేష్‌గౌడ్, రాజేశ్వరి, గంగాభవాని, బ్రహ్మచారి,నరసింహా తదితరులు ఉన్నారు.

# బాధ్యతతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలి




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** సర్పంచ్ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లు బాధ్యతతో పనిచేసి ప్రజా సమస్యలను పరిష్కరించాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. మండలంలోని గూడూరుకు చెందిన బీఆర్ఎస్ మద్దతుతో గెలుపొందిన సీపీఎం సర్పంచ్ అభ్యర్థి బొగ్గారపు కృష్ణయ్య గెలవగా సోమవారం అమరవీరుల కార్యాలయంలో సర్పంచ్, వార్డు మెంబర్లను సన్మానించి మాట్లాడారు. గెలుపొందిన వారు నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామంలో సమస్యలను పరిష్కరించాలని సూచించారు. కార్యక్రమంలో డబ్బికార్ మల్లేష్, వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీశ్చంద్ర, జొన్నలగడ్డ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భవిష్యత్తు కాలం మనదే

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపు అంప వరకు పోరాడిన గులాబి సైనికులు అధైర్యపడవద్దని భవిష్యత్తు కాలం మనదేనని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు భరోసానిచ్చారు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన సర్పంచ్‌లను సోమవారం అబినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటమిలు సహజమని ఫలితాల నుంచి పాఠం నేర్చుకోని పోరాటానికి సిద్ధం కావాలన్నారు. గెలుపొందిన సర్పంచ్, వార్డు సభ్యులను ఆయన అబినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్దార్ధ, నాయకులు ఎండి.యూసుఫ్, ఆంగోతు హాతీరాంనాయక్, కుందూరు వీరకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




## బరాఖత్‌గూడెం సర్పంచ్‌గా గురవయ్య



**ప్రజాపక్షం/మునగాల:** టిడిపి, టిఆర్ఎస్ పార్టీలు బలపర్చిన అభ్యర్థి చల్లా గురవయ్య కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఉప్పుల నాగిరెడ్డిపై 593 ఓట్ల మెజార్టీతో గెలుపొందాడు. ఉప సర్పంచ్‌గా వేనేపల్లి శైలజ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 7 వార్డులు టిడిపి, టిఆర్ఎస్‌లు, మూడు వార్డులు కాంగ్రెస్, 2 వార్డులు ఇండిపెండెంట్ అభ్యర్థులు గెలుచుకున్నారు. దీంతో గ్రామంలోని టిఆర్ఎస్, టిడిపి నాయకులు సంబురాలు జరుపుకున్నారు. టిడిపి నాయకుడు చల్లా గురవయ్యను అభినందించిన మండల పార్టీ నాయకులు తెలంగాణ రాష్టంలో రెండవ విడతలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో మండలంలోని బరాఖత్‌గూడెం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా తెలుగు దేశం పార్టీ అభ్యర్థి చల్లా గురవయ్యను గెలిపించిన ప్రజలకు ఓటర్ మహాశయులకు టిడిపి మండల నాయకులు నాదేళ్ల గోపాలరావు సోమవారం ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలిపారు.



## మంత్రిని కలిసిన దోరేపల్లి సర్పంచ్

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఈనెల 11న జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో కనగల్ మండలం దోరపల్లి గ్రామం సర్పంచ్‌గా గెలుపొందిన బక్క ఎల్లమ్మ సోమవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపల్లి వీరసేనారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులో రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి సర్పంచ్ ఎల్లమ్మను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేమిరెడ్డి రవీందర్ రెడ్డి,కడారి శంకర్,మన్నెం శ్రీనివాస్,భైరగోని దుర్గయ్య, మన్నెం మల్లేష్, సైదులు,బక్క రాజశేఖర్ ఉన్నారు.

## వడాయిగూడెం గ్రామ సర్పంచ్‌గా నీల శిరీష ఓం ప్రకాష్



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామ సర్పంచ్‌గా నీల శిరీష ఓం ప్రకాష్ గౌడ్ భారీ మెజార్టీతో గెలుపొందారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో సమీప కాంగ్రెస్ అభ్యర్థిపై 250 ఓట్లకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. శిరీష భర్త ఓం ప్రకాష్ గౌడ్ ప్రస్తుతం మండల బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఈ సందర్భంగా శిరీషను ఫోన్ చేసి అభినందించారు. గెలిపించిన గ్రామ ప్రజలకు సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధికి శక్తివంచన లేకుండా నిర్విరామంగా కృషి చేస్తానని వెల్లడించారు.

## బిఆర్ఎస్‌కు వ్యతిరేకంగా పని చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధం

**ప్రజాపక్షం/చండూరు:** ఇటీవల జరిగన స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని గెలవకుండా తాము పనిచేసినట్లు నిరూపిస్తే దేనికైన సిద్ధం అని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పందుల బిక్షం అన్నారు. సోమవారం ఆయన చండూరులో మాట్లాడుతూ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిని వర్కాల సునంద శ్రవణ్ కు మాకు ఎలాంటి మనస్పర్థలు లేవని అన్నారు. తాము బిఆర్ఎస్ పార్టీ బలోపేతం కోసం నిరంతరం కృషి చేసిన నాయకులమని అన్నారు. కొందరు నాయకులు స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం మాపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.పార్టీ బలోపేతం కోసం ఎవరు ఏం చేశారన్నది పార్టీ కార్యకర్తలు, ప్రజలే చెప్తుతారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని పోటీలో పెట్టి కాంగ్రెస్ వాళ్లతో కుమ్మకైది మీరుకాదా అని అన్నారు. గ్రామ శాఖ పెట్టి రివ్యూ చేసే దైర్యం లేక పార్టీని బలహీనపరుస్తూ చిల్లర రాజకీయాలు చేస్తూ ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని అన్నారు.

## టీ షర్టులు పంపిణీ

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** పట్టణంలోని ఎన్జీ కళాశాల మైదానంలో కోమటిరెడ్డి ప్రతిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎన్ పి ఎల్ 6 టోర్నమెంట్ లో పాల్గొంటున్న మర్రిగూడ స్టార్ 11 క్రికెట్ టీంమ్ కి సోమవారం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి,మాజీ జెడ్‌పిటిసి వంగూరి లక్ష్మయ్యలు కలిసి టీ షర్టు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు తమ ప్రతిభను కనబరిచి విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, క్రీడాకారులు పాల్గొన్నారు.





## తాజ్‌పూర్ సర్పంచ్‌గా సంతోష శ్రీనివాస్ విజయం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా భువనగిరి మండలం తజ్బార్ గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ర్యాకల సంతోష శ్రీనివాస్ ఘనవిజయం సాధించారు. ఎన్నికల్లో ఇద్దరు అభ్యర్థులు పోటీపడగా బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ర్యాకల సంతోష శ్రీనివాస్ గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు. ర్యకాల శ్రీనివాస్ సంతోష్‌కి 854 ఓట్లు రాగా తన సమీప ప్రత్యర్థికి 203 ఓట్లు వచ్చాయి. ర్యకాల సంతోష శ్రీనివాస్‌కి 651 మెజార్టీ ఓట్లు వచ్చాయి. గ్రామంలో 8 వార్డ్ నెంబర్లకు 8 వార్డ్ నెంబర్లు క్లీన్ స్లిప్ బిఆర్ఎస్ పార్టీ గెలుపొందారు.

## ప్రజా సేవే ముఖ్యం



**ప్రజాపక్షం/వలిగొండ :** పదవులు ముఖ్యం కాదు ప్రజాసేవ ముఖ్యమని సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన టిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి పలుసంరమేష్ గౌడ్ అన్నారు. సోమవారం మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ మరియు టిఆర్ఎస్ ముఖ్య నాయకులతో కలిసి విలేకరుల మీడియా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఓటర్లను అనేక ప్రలోభాలకు గురిచేసిన వలిగొండ ప్రజానికం నిస్వార్థపరుడినైన నా వైపే మొగ్గు చూపారని, ఆశీర్వదించి ఓట్లు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువజన విభాగం నాయకుడు వల్లమల్ల కృష్ణ, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు మొహమ్మద్ అఫ్రోజ్, వార్డ్ మెంబర్లు బల్గూరి నరేష్ రెడ్డి, యాదలక్ష్మి సుధాకర్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన సర్పంచ్, వార్డ్ మెంబర్లు

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** అనంతారం గ్రామ కాంగ్రెస్ నుండి భారీ మెజారిటీతో గెలుపొందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పక్కిర్ కొండల్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి పల్లెపాటి నాగరాణి రాజలింగం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని క్యాంప్ ఆఫీస్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను వారు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పక్కిర్ కొండల్ రెడ్డి, వార్డు మెంబెర్‌లు మచ్చ రమేష్, మచ్చ విజయలక్ష్మి బాలకృష్ణ, ఎర్ర మమత శంకర్, పబ్బల స్వాతి నర్సింహా, నాయకులు విఠల్ వెంకటేష్, ఎర్ర మహేష్, శివ, పల్లెపాటి చిన్న అంజయ్య పాల్గొన్నారు.




# రామన్నపేట మండలంలో గెలుపొందిన సర్పంచ్‌లు వీరే

**ప్రజాపక్షం/ రామన్నపేట:** రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ఆదివారం జరగగా ఓట్ల లెక్కింపు రాత్రి వరకు కొనసాగాయి. మండలంలోని 24 గ్రామ పంచాయతీల్లో గెలుపొందిన సర్పంచ్‌ల వివరాలు ఇలా ఉన్నాయి. రామన్నపేట గరిక సత్యనారాయణ(కాంగ్రెస్), ఇంద్రపాలనగరం గర్దాసు విక్రమ్(బీఆర్ఎస్), వెల్లంకి ఈడెం రాధాశ్రీనివాస్(బీఆర్ఎస్), సర్నేనిగూడెం గంగాదేవి స్వామి (కాంగ్రెస్), కొమ్మాయిగూడెం మారేపల్లి మల్లారెడ్డి (కాంగ్రెస్), బోగారం కూనూరు సాయికుమార్(బీఆర్ఎస్), నీర్నెముల కందిమళ్ల గోపాల్‌రెడ్డి(కాంగ్రెస్), లక్ష్మాపురం పులిపలుపుల సునీతవీరస్వామి(బీఆర్ఎస్), కొత్తగూడెం భద్రం యాదమ్మ(కాంగ్రెస్), శోభనాద్రిపురం కంచి మధుసూదన్(స్వతంత్ర్య అభ్యర్థి), దుబ్బాక గట్టు నరసింహా(సీపీఎం), మునిపంపుల బొడ్డుపల్లి వెంకటేశం(సీపీఎం), పల్లివాడ కంభంపాటి శ్రీనివాస్‌గౌడ్(బీఆర్ఎస్), ఎన్నారం వెలగపూడి జనని (కాంగ్రెస్), కుంకుడుపాముల గొలుసుల సత్తయ్య(బీఆర్ఎస్), తుర్కపల్లి చిల్ల వరలక్ష్మి(కాంగ్రెస్), బాచ్చుప్పల బాచుప్పల మాధవి(కాంగ్రెస్), జనంపల్లి బండ సరోజ(కాంగ్రెస్), ఇస్కిల్ల పైళ్ల చందన(కాంగ్రెస్), ఉత్తటూరు కోళ్ల రామకృష్ణ (కాంగ్రెస్), కక్కిరేణి జిల్లా మధురవేణి(కాంగ్రెస్), సిరిపురం అంబటి ఉపేంద్రమ్మ(బీఆర్ఎస్), నిదాన్‌పల్లి నారపాక మాధవియాదయ్య(కాంగ్రెస్), సూరారం(ఏకగ్రీవం).

## ఎమ్మెల్యే కుంభంను కలిసిన వాకిటి

**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా డీసీసీ ఉపాధ్యక్షులు వాకిటి పద్మా అనంతరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు సోమవారం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో అరూర్ గ్రామ సర్పంచ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సుక్క ముత్యాలు ఘన విజయం సాధించిన సందర్భంగా ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా అరూర్ గ్రామం నుంచి భారీ ర్యాలీగా ఎమ్మెల్యే నివాసానికి చేరుకున్న కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచ్ సుక్క ముత్యాలు, వార్డు సభ్యులను కూడా ఎమ్మెల్యే శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు బుర్ర నరసింహ, ఉప సర్పంచ్ గొట్టేటి సత్యనారాయణ, వార్డు సభ్యులు రేఖ, మచ్చ గిరి యాదవ్, కసిరబోయిన మచ్చగిరి యాదవ్, వేముల అనిల్, పులగూర్ల మచ్చ గిరి, కేదారి మనిషా, నరేష్, ఎలిమినేటి సురేష్, బాల రాజు తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



## పోనుగోడులో పోలీస్ కవాతు



**ప్రజాపక్షం/గరిడేపల్లి :** గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన గరిడేపల్లి, పొనుగోడులో శాంతి భద్రతలను పటిష్టం చేసే చర్యల్లో భాగంగా గరిడేపల్లి ఎస్ఐ చలికంటి నరేష్ ఆధ్వర్యంలో సోమవారం పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలు ఎలాంటి భయాందోళనలకు లోనుకాకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనలు, అక్రమ ప్రచారం, ప్రలోభాలు, అశాంతికి దారితీసే చర్యలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. గ్రామ పంచాయితీ ఎన్నికలు ప్రశాంతంగా నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయి బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ జగన్నాథం, సుంకరి నగేష్, రవీందర్, రాము, సైదులు, విష్ణు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆగి ఉన్న లారీని ఢీకొట్టి యువకుడి మృతి



**ప్రజాపక్షం/సూర్యాపేట రూరల్ :** ఆగి ఉన్న లారీని వెనుక నుండి కారుతో ఢీకొట్టిన సంఘటనలో యువకుడు మృతి చెందిన సంఘటన జాతీయ రహదారిపై రాయినిగూడెం శివారులో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రాయినిగూడెం గ్రామానికి చెందిన సయ్యద్ హుస్సేన్ అలియాస్ సైదులు (35) మెకానిక్ సూర్యాపేట నుంచి రాయినిగూడెం వెళ్తుండగా రహదారి పక్కనే నిలిచి ఉన్న లారీని వెనుక నుంచి ఆయన ప్రయాణిస్తున్న కారు ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో సయ్యద్ అక్కడికి అక్కడే మృతి చెందారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## సిపిఐ(ఎం) బలపర్చిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి గెలుపు ఖాయం

**ప్రజాపక్షం/చింతలపాలెం:** సిపిఎం బలపర్చిన బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కందుల రామకోటిరెడ్డి గెలుపు ఖాయమని సిపిఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సర్పంచ్ అభ్యర్థి ఇంట్లో ఏర్పాటు చేసిన ఎన్నికల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి కందుల రామకోటిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుందరమౌళేశ్వరరెడ్డి, మాజీ సర్పంచ్ పొదిల గోపయ్య, షేక్ దస్తగిరి, జంగాల పుల్లయ్య, యరబోలు గోవిందరెడ్డి, పంతు లు, జాని, మోర్తాల వెంకటరెడ్డి, మైబల్లి, అబ్దుల్, ఎర్రం సంభిరెడ్డి, రఫీ పాల్గొన్నారు.





## రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/మోటకొండూరు :** తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ అధిక స్థానాలు కైవసం చేసుకుంటుందని రాబోయే కాలంలో బిఆర్ఎస్ అధికారంలోకి వస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డి గూడెం, చాడ, మోటకొండూరు గ్రామాలలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు అభ్యర్థులు కాటిక రవి, పబ్బతి శ్రీదర్ రెడ్డి, వడ్డెబోయిన శ్రీలత శ్రీనివాస్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, గాదగాని మాణిక్యం, బోట్ల యాదయ్య, మహమూద్, సుదర్శన్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేని కలిసిన నూతన పాలకవర్గం



**ప్రజాపక్షం/బీబీనగర్ :** మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా గెలుపొందిన పంజాల శ్రీనివాస్ గౌడ్ ,పాలకవర్గ సభ్యులు సోమవారం భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్ ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సర్పంచ్‌తో పాటు 12 మంది వార్డు సభ్యులను శాలువాలతో సన్మానించి అభినందించారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి గోలి ప్రణీత, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోలి పింగళి రెడ్డి, పంజాల రామాంజనేయులు గౌడ్, కాసుల ఆంజనేయులు గౌడ్, పంజాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధే ప్రధాన ఎజెండా



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం సీతారాంపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి సబితను కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని సోమవారం గ్రామంలో విస్తృత స్థాయిలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈనెల 17న జరిగే ఎన్నికల్లో కత్తెర గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు.

## ఆర్థిక సహాయం అందజేత

**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని కిష్టపురం గ్రామానికి చెందిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీచేసి గుండెపోటుతో మృతి చెందిన చెన్నగోని కాటంరాజు కుటుంబ సభ్యులను ఓబీసీ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ మృతిని పరామర్శించి వారి భౌతికకాయన్నికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులకు రూ.50 వేల రూపాయలు ఆర్థిక సాయం చేశారు.ఆయన వెంట ఇప్పర్తి గ్రామ నూతన సర్పంచ్ చీమల రాజు యాదవ్, ఆవుల శ్రీనివాస్ యాదవ్,బొజ్జ శ్రీనివాస్,కిష్టపురం మాజీ ఉప్పసర్పంచ్ ఆకుల అనిల్,ఆకుల లింగస్వామి,బాకీ శ్రీక్రాంత్, అంతటి అంజయ్య గౌడ్,రేవిల్లె నర్సింహా తదితరులు పాల్గొన్నారు.



## వేములకొండ గ్రామ సర్పంచ్‌గా ఏర్పుల వెంకటేశం



**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వేములకొండ గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఏర్పుల వెంకటేశం ఘన విజయం సాధించారు. వెంకటేశం ఘన విజయం సాధించినందులకు గ్రామ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కేర్చిపల్లి సర్పంచ్‌గా రెండోసారి విజయం మద్దెల మంజుల నాగరాజు



**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని కేర్చిపల్లి గ్రామ సర్పంచ్‌గా రెండవసారి మద్దెల మంజుల నాగరాజు విజయం సాధించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన నాయకులకు, కార్యకర్తలకు, ఓటర్లకు గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గురునాథ్ పల్లి గ్రామ సర్పంచ్‌గా ఆవుల నరసింహ యాదవ్



**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గురునాథ్ పెల్లి గ్రామ సర్పంచ్‌గా ఆవుల నరసింహ యాదవ్ ఘన విజయం సాధించారు. తన సమీప కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన బిఆర్ఎస్ పార్టీ సర్పంచి అభ్యర్థి ఆవుల నరసింహ యాదవ్ మాట్లాడుతూ నా విజయానికి సహకరించిన గ్రామ ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## గెలిచినా, ఓడినా ప్రజల మధ్యనే ఉంటా

**ప్రజాపక్షం/వలిగొండ :** వలిగొండ మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ అభ్యర్థి పల్సర్ రమేష్ మాట్లాడుతూ గెలుపోటములు సహజం ప్రజాసేవ ముఖ్యం అని ప్రజాస్వామ్యంలో ప్రజలతో మమేకమై ప్రభుత్వ హామీల పై ప్రజల పక్షాన పోరాటం చేస్తానని ప్రజలతోనే ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి మొగుళ్ల శ్రీనివాస్ గౌడ్, పబ్బు శ్రీనివాస్ గౌడ్, కళ్లెం మారయ్య, ఎదురుగట్ల రాములు, శ్రీనివాస్ గుప్తా, బల్గోరు నరేష్ రెడ్డి, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



# బీబీనగర్ మండలంలో 17 మంది కాంగ్రెస్ సర్పంచులు గెలుపు

**ప్రజాపక్షం/బీబీనగర్ :** రెండో విడత జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అర్ధరాత్రి వరకు ఓట్ల లెక్కింపు జరిగిన అనంతరం వచ్చిన ఫలితాల్లో 17 మంది కాంగ్రెస్ సర్పంచులు,10 మంది టిఆర్ఎస్ సర్పంచులు, ఆరుగురు కాంగ్రెస్ మద్దతుతో గెలుపొందిన వారు అందులో బీబీనగర్ మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా పంజాల శ్రీనివాస్ గౌడ్, ఉపసర్పంచ్ గోలి నర్సింహారెడ్డి, అన్నంపట్ల సర్పంచిగా రాహుల రాజు, ఉప సర్పంచ్‌గా నవనీత, బట్టుగూడెం సర్పంచ్‌గా దాస మౌని శ్రీలత, ఉప సర్పంచ్‌గా రాములు యాదవ్, బ్రాహ్మణపెల్లి సర్పంచిగా కొలను వాణి, ఉప సర్పంచ్‌గా అందే యాదయ్య, చిన్నరావుపల్లి సర్పంచిగా కొమురెల్లి శ్రీకాంత్, ఉపసర్పంచ్ భారతి, గొల్లగూడెం సర్పంచ్‌గా పర్వత మాధవి, ఉపసర్పంచ్‌గా బాలకృష్ణారెడ్డి, గూడూరు సర్పంచిగా బింగి అలివేలు మంగ, ఉపసర్పంచ్‌గా జన సత్యనారాయణ, గుర్రాలదండి సర్పంచ్‌గా ధరావత్ గోపి నాయక్, ఉపసర్పంచ్‌గా ధరవ శీను, జైనపల్లి సర్పంచిగా నక్తి శ్రీలత, ఉపసర్పంచిగా బాలమణి, జమ్మిలాపేట సర్పంచ్‌గా బండారు మహేందర్, ఉపసర్పంచిగా టి.బాలమణి, జంపల్లి సర్పంచ్‌గా ఏర్పుల మనోహర్, ఉపసర్పంచిగా పి.మాధవి, జియాపల్లి సర్పంచిగా ఎరుకల జమున, ఉపసర్పంచిగా డి.నరేందర్, జియాపల్లి సర్పంచ్ ధారావత్ గోవింద్, ఉప సర్పంచ్‌గా కే.నరేష్, కొండమడుగు సర్పంచ్‌గా కడెం పాండురంగం, లక్ష్మీ దేవి కూడా సర్పంచిగా కుక్కల కొండ భాను, ఉప సర్పంచ్‌గా మహేందర్రెడ్డి, మాదారం సర్పంచిగా అందాల వెంకటరెడ్డి, ఉప సర్పంచ్‌గా పి.శ్రీరాములు, మహాదేవపూర్ సర్పంచ్‌గా దండం అనిత, ఉపసర్పంచ్‌గా భవాని, మక్తానంతారం సర్పంచిగా ధర్మబోయిన కిలేందర్, ఉపసర్పంచ్‌గా గ్యార మనీషా, మగ్దంపల్లి సర్పంచిగా షిగా నరేష్, ఉపసర్పంచిగా సోనీ, మీది తండా సర్పంచిగా రమావత్ సురేష్, నెమరుగముల సర్పంచ్‌గా పాలకూర సప్న లత, ఉపసర్పంచ్ గాసాయికుమార్, పడమటి సోమవారం సర్పంచ్‌గా బద్దం అంజయ్య, ఉప సర్పంచ్‌గా ప్రదీప్ గౌడ్, పెద్దపలుకు తండా సర్పంచ్ గాబానోతు నీల, ఉప సర్పంచ్‌గా కే.దేవేందర్, రాఘవపురం సర్పంచ్‌గా సిద్ధగోని శ్రీకాంత్, ఉప సర్పంచ్‌గా సిలువేరు కవిత, రాహింఖాన్‌గూడ సర్పంచిగా నవ్య శృతి, ఉపసర్పంచిగా మంచాల ప్రభాకర్, రాయరావుపేట సర్పంచ్‌గా బుర్ర రమేష్, ఉపసర్పంచిగా శివ నాగరాజు, రవిపహడ సర్పంచ్‌గా ఏం.వెంకటేష్, ఉపసర్పంచిగా బుచ్చయ్య, రుద్రవెల్లి సర్పంచ్‌గా జిలకపల్లి సరళ, ఉప సర్పంచ్‌గా చిరంజీవి, వెనికిర్యాల సర్పంచ్‌గా చింతల నాగలక్ష్మి , ఉప సర్పంచ్, గా లక్ష్మీనారాయణ, ఎర్రబెట్టి తండా సర్పంచిగా సరోజ, ఉప సర్పంచ్‌గా బాలు గెలుపొందినట్లుగా ఎన్నికల అధికారి తెలిపారు.

# కోదాడలో కాంగ్రెస్‌కు పరాభవం



**ప్రజాపక్షం/కోదాడ:** కోదాడ నియోజకవర్గంలో జరిగిన పంచాయితీ ఎన్నికల్లో ప్రత్యక్షంగా బిఆర్ఎస్ మద్దతుచ్చిన అభ్యర్థులు గెలవంతో పాటు పరోక్షంగా బిఆర్ఎస్ నాయకులు మద్దతునిచ్చిన అభ్యర్థులు మెజార్టీ విజయం సాధించి అధికార పార్టీ కాంగ్రెస్‌కు పరాభవం చవి చూపారని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ స్పష్టం చేశారు. సోమవారం ఆయన నివాసంలో బిఆర్ఎస్ నాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీ మద్దతు ఇచ్చిన అభ్యర్థులు మూడు శాతం ఓటమి పాలైనారని అందుకు ఎమ్మెల్యే విడుదల చేసిన క్లిపింగ్‌లే సాక్ష్యంమని గణాంకాలతో వివరించారు. మునగాల పంచాయితీ ఎన్నికలలో ప్రజాస్వామ్యం అపహాస్యమైందని, ఓఅక్రమార్కుడిపై శివాజీ గెలిచినప్పటికి మంత్రి ఉత్తమ్ అధికారాన్ని అడ్డుపెట్టుకుని అధికారులపై వత్తిడి తేవడం సిగ్గు చేటన్నారు. అవినీతికి పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శివాజీకి న్యాయం కోసం కోర్టును ఆశ్రయిస్తామన్నారు. బిఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచ్‌లను కండువా కప్పేందుకు సన్నద్ధం కావడం శోచనీయమన్నారు. ఈ విలేకరుల సమావేశంలో కందిబండ సత్యనారాయణ, తొగరు రమేష్, భూపాల్‌రెడ్డి, ఎస్‌కె నయీం, శెట్టి సురేష్, కర్ల సుందర్‌బాబు, శోభరాణి, అభి, మాదల ఉపేందర్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే గ్రామాల అభివృద్ధి

**ప్రజాపక్షం/నల్లగొండ(గుర్రంపోడు):** కాంగ్రెస్ పార్టీతోనే గ్రామాల అభివృద్ధి జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత అన్నారు.సోమవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ గుర్రంపోడు గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి కుప్ప అమరేందర్ గౌడ్‌ను అధిక మెజారితో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజాప్రభుత్వం ఏర్పడిన తర్వాత 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు,రైతు భరోసా,సన్న బియ్యం లాంటి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. ఈసమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తగుళ్ల సర్వయ్య యాదవ్,కుప్ప రాములు,చనమల జగదీశ్వర్ రెడ్డి,జాలచిన సత్తయ్య,షేక్ సయ్యద్ మియా,పగిళ్ల లాలయ్య,కుప్ప సురేందర్,రేపాక లింగయ్య, మండలి లింగయ్య,మేడి వెంకన్న పాల్గొన్నారు.



## తూటిపేట తండా ఉపసర్పంచ్‌గా సీతారాం

**ప్రజాపక్షం/తిరుమలగిరి సాగర్:** మండల పరిధిలోని తూటిపేట తండా గ్రామ ఉపసర్పంచ్‌గా మెగావాత్ సీతారాంను ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు.పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా మెగావత్ మన్నీ విజయం సాధించగా ఉప సర్పంచ్‌గా సీతారాంను ఓటింగ్ ద్వారా ఎన్నికైనారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం తనమీద ఉన్న నమ్మకంతో వార్డు సభ్యునిగా, ఉపసర్పంచ్‌గా ఎన్నుకున్న గ్రామ ప్రజలకు రుణపడి ఉంటానని పేర్కొన్నారు.







## గ్రామాల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్యత

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికి అందించే విధంగా పాలన సాగించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు, వార్డు సభ్యులు సోమవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలిశారు. వారిని ఎమ్మెల్యే అభినందించి సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులుగా వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని అప్పుడే ప్రజా మన్ననలను పొందుతారన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వలిగొండ సర్పంచ్ అభ్యర్థిగా కుంభం వెంకట పాపిరెడ్డి ఘన విజయం



**ప్రజాపక్షం/వలిగొండ :** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ గ్రామ సర్పంచిగా భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి సహకారంతో స్వర్గీయ రమణారెడ్డి ఆశయ సాధన కోసం వలిగొండ గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపించడానికి రాజకీయ వారసునిగా బరిలోకి నిలిచిన కుంభం వెంకట పాపిరెడ్డి సమీప బిఆర్ఎస్ ప్రత్యర్థి పై 475 ఓట్లు మెజారిటీతో విజయం సాధించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కంకల కిష్టయ్య గ్రామపంచాయతీ సర్పంచ్ వెంకట పాపిరెడ్డికి, ఉప సర్పంచ్ వార్డు మెంబర్లకు పూలమాలవేసి శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్ కుమార్, సీనియర్ నాయకులు కుంభం విద్యాసాగర్ రెడ్డి, బత్తిని సహదేవ్, కాసుల వెంకన్న శుభాకాంక్షలు తెలిపారు.

## ఇబ్రాహింపురం ఉపసర్పంచ్‌గా శివరాములు

**ప్రజాపక్షం/తుర్కపల్లి :** తుర్కపల్లి మండలంలోని ఇబ్రాహింపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా పడుతూవస్తున్న నేపథ్యంలో సోమవారం రిటర్నింగ్ అధికారి ఆధ్వర్యంలో జరిగిన ఎన్నికలో నాగాయపల్లి శివరాములు ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. గ్రామంలో మొత్తం 8వార్డు సభ్యులకు గాను ఏడుగురు సభ్యులు మద్దతు ప్రకటించడంతో ఉపసర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నాగాయపల్లి శివరాములుకు అధికారి ప్రవీణ్ కుమార్ నియామక పత్రాన్ని అందచేశారు. తన ఎన్నికకు సహకరించిన వార్డు మెంబర్లకు, వార్డు మెంబర్‌గా ఆశీర్వదించిన ప్రజలకు కృతజ్ఞతలు



# పై చేయే అయినా గట్టి పోటీ



**-పాలేరులో పుంజుకున్న బిఆర్ఎస్**
**-మంచి ఫలితాన్ని సాధించిన ఫ్రంట్**

**ప్రజాపక్షం/ ఖమ్మం :** పాలేరు నియోజక వర్గంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పై చేయి సాధించినప్పటికీ అత్యుత్తమ ఫలితాలను నమోదు చేయలేకపోయింది. ఈ నియోజక వర్గ వ్యాప్తంగా బిఆర్ఎస్, సిపిఎం ఫ్రంట్ కాంగ్రెస్‌కు గట్టి పోటీనిచ్చింది. అంతిమంగా కాంగ్రెస్సే ఎక్కువ స్థానాల్లో విజయం సాధించినప్పటికీ రెండు మండల కేంద్రాల్లో ఓటమి చవి చూడక తప్పలేదు. మేజర్ పంచాయతీ అయినా నేలకొండపల్లి గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ గెలుపొందగా ముదిగొండ మండల కేంద్ర పంచాయతీని సిపిఎం భారీ మెజార్టీతో గెలుచుకుంది. మొత్తంగా నియోజక వర్గంలో 134 గ్రామ పంచాయతీలు ఉండగా కాంగ్రెస్ 78 స్థానాల్లోనూ, బిఆర్ఎస్ 34, సిపిఎం ఎనిమిది, సిపిఐ నాలుగు, ఇతరులు 10 స్థానాల్లో విజయం సాధించారు. అనేక మేజర్ పంచాయతీలలో విపక్ష కూటమి పాగా వేసింది. ఖమ్మం ఎంపి రామసహాయం రఘురాంరెడ్డి సొంత గ్రామం చేగొమ్మలోనూ ఫలితం బిఆర్ఎస్‌కే సానుకూలంగా మారింది. కాంగ్రెస్, బిఆర్ఎస్ అభ్యర్థులకు సమానంగా ఓట్లు రావడంతో లాటరీ తీయగా పంచాయతీ బిఆర్ఎస్ వశమైంది. పంచాయతీ ఎన్నికల సమయం నుండి మాజీ శాసన సభ్యుడు కందాళ ఉపేందర్‌రెడ్డి గ్రామాల వెంట తిరుగుతూ అభ్యర్థులకు దన్నుగా నిలవగా కాంగ్రెస్ పార్టీ నుండి నాయకత్వం పని చేసినప్పటికీ అంత మెరుగైన ఫలితాలను పొందలేకపోయింది. రెండవ విడతలో జరిగిన పాలేరు నియోజక వర్గ ఫలితాలు మరోసారి ఆలోచింపజేసేవిధంగా ఉన్నాయి. కాంగ్రెస్ మిత్రపక్షాలకు ఆశించినంత సంపూర్ణ సహకారం అందించ లేదని కొన్ని పంచాయతీలలో విపక్ష బిఆర్ఎస్ సిపిఎం కూటమిలకు సహకరించిందన్న ఆరోపణలు కూడా వినవస్తున్నాయి. మొత్తంగా పాలేరు నియోజక వర్గంలో అధికార పార్టీని ఆలోచింపజేసే రీతిలో ఎన్నికల ఫలితాలు ఉండటం గమనార్హం.

# ఖమ్మంరూరల్ మండల సర్పంచ్‌లు వీరే..



**సిపిఐ-4, సిపిఎం-4, కాంగ్రెస్-8, బిఆర్ఎస్-5**

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** 1)పల్లెగూడెంచుండూరి సృజన(సిపిఐఏకగ్రీవం),2) దారేడుబత్తుల వెంకటేశ్వర్లు(సిపిఐఏకగ్రీవం),3) కస్నాతండాపాపనాయక్(కాంగ్రెస్282),4 ) పోలేపల్లిబత్తిని మహేష్(కాంగ్రెస్88), 5) తీర్థాలశైలజాశివశంకర్(బిఆర్ఎస్‌మెజార్టీ156), 6) ఆరెకోడుఆరెంపులరమాదేవి(సిపిఎం93),7) కొండాపురందాసరి పద్మ(బిఆర్ఎస్‌మెజార్టీ 71), 8) గూడూరుపాడుపుచ్చకాయల శ్రీదేవికమలాకర్(సిపిఐమెజార్టీ13), 9)తనగంపాడు అశ్వినిరాందాస్(కాంగ్రెస్‌మెజార్టీ125), 10) పోలిశెట్టిగూడెంజాన్‌రెడ్డి(కాంగ్రెస్‌మెజార్టీ569), 11) ఆరెంపులబండి సతీష్(కాంగ్రెస్‌మెజార్టీ684) ,12) చింతపల్లిఆరెంపుల మరియమ్మ(బిఆర్ఎస్‌మెజార్టీ74), 13) గోళ్లపాడుగుండు శ్రావణి(బిఆర్ఎస్‌మెజార్టీ22), 14) పొన్నెకల్లుకోటి శ్రీనివాసరావు(సిపిఎంమెజార్టీ510), 15) ఎంవీ.వెంకటాయపాలెంవేగినాటి విజయ్(సిపిఎంమెజార్టీ814), 16)పడమటితండా బోడ భీమా(సిపిఐమెజార్టీ269), 17) కామంచికల్‌బొప్పి ప్రభాకర్(బిఆర్ఎస్‌మెజార్టీ109), 18) కాచిరాజుగూడెంమాళోత్ హరి(సిపిఎంమెజార్టీ129),19) తల్లంపాడు అంబేద్కర్(కాంగ్రెస్‌మెజార్టీ161) 20) ఆరెకోడుతండాగుగులోతు మంగమ్మ(కాంగ్రెస్‌మెజార్టీ95), 21)మంగళగూడెంమేకల సత్యనారాయణ(కాంగ్రెస్‌మెజార్టీ195)

# నూతన బస్టాండ్‌ను పరిశీలించిన రోడ్డు రవాణా సంస్థ డైరెక్టర్ నాగిరెడ్డి



**ప్రజాపక్షం/ ఖమ్మం :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వైస్ ఛైర్మన్ మేనేజింగ్ అండ్ డైరెక్టర్ వై. నాగిరెడ్డి సోమవారం జిల్లా పర్యటనలో భాగంగా ఖమ్మం నూతన బస్‌స్టేషన్‌ను సందర్శించారు. బస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి ప్రయాణికులకు అందిస్తున్న సౌకర్యాలు, సేవలపై సమగ్ర సమచారం అడిగి తెలుసుకున్నారు. విమానాశ్రయం తరహాలో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించే దిశగా బస్‌స్టేషన్‌లో ఉన్న టికెట్ కౌంటర్లు, ప్లాట్‌ఫారమ్‌లు, విశ్రాంతి గదులు, త్రాగునీటి సౌకర్యాలు, పరిశుభ్రమైన క్యాంటీన్ పరిసరాలు, ప్రయాణికులకు అందుబాటు ధరలలో వస్తువులను విక్రయించడం, పార్కింగ్ ఏర్పాట్లు తదితర అంశాలను పరిశీలించారు. బస్‌స్టేషన్ ప్రాంగణంలో శుభ్రత, భద్రత, ప్రయాణికుల రద్దీ నిర్వహణ, బస్సుల టైమ్ మేనేజ్‌మెంట్ పై డిపో అధికారులతో చర్చించారు. రోడ్డు సౌకర్యాలు ఉన్నప్పటికీ బస్ సౌకర్యం లేని గ్రామాల వివరాలతో సమగ్ర నివేదిక తయారు చేయాల్సిందిగా అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖమ్మం జిల్లా ప్రజలకు మెరుగైన పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ సేవలు అందించడం ఆర్టిసి ప్రధాన బాధ్యత అన్నారు. పండుగలు, పరీక్షలు, వ్యవసాయ సీజన్ వంటి సందర్భాల్లో అదనపు బస్సులు నడపటం ప్రయాణికుల డిమాండ్‌ను బట్టి పుణ్యక్షేత్రాలకు తగినన్ని బస్సులను ఆపరేట్ చేయడం ద్వారా అదనపు ఆదాయాన్ని సమకూర్చుకోవడానికి అవసరమైన ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో టిజిఎస్ ఆర్టిసి ప్రాంతీయ మేనేజర్ సరిరామ్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ మల్లయ్య, స్థానిక డిపో మేనేజర్ శివప్రసాద్, విజిలెన్స్ అండ్ సెక్యూరిటీ ఆఫీసర్ రవీందర్, అకౌంట్స్ ఆఫీసర్ జ్యోత్స్న, పర్సనల్ ఆఫీసర్ సంపత్, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాజుమల్లాయిగూడెంలో సిపిఐ భారీ ర్యాలీ



**ప్రజాపక్షం/ ఖమ్మం :** కారేపల్లి మండలం బాజుమల్లాయిగూడెంలో సిపిఐ అభ్యర్థి కోరం కోటమ్మ గెలుపును కాంక్షిస్తూ సిపిఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ జాతీయ సమితి సభ్యు లు బాగం హేమంతరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతామని ఆయన తెలిపారు. గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడటంతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివక్షకు తావులేకుండా అర్హులందరికీ అందేలా కృషి చేస్తామని ఆయన తెలిపారు. కోరం కోటమ్మను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులు యర్రాబాబు, రావి శివరామకృష్ణ, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, సిపిఐ నాయకులు ఉంగరాల సుధాకర్, బాగం మాధవరావు, రాంబాబు, వెంకట్, బొమ్మగాని మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రచార ముగిసింది.. పంపకం ప్రారంభమైంది..

**ప్రజాపక్షం/కల్లూరుః** గ్రామ పంచాయతీ ఎన్నికల మూడో విడత ప్రచారం సోమవారంతో ముగిసింది. పంపకాల ప్రభావం ప్రారంభమైంది. మండల పరిధిలోని పలు గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థులు వార్డ్ కార్యకర్తలతో, అభ్యర్థులతో ఇంటింటికి సుక్క ముక్క చీర జాకెట్ ప్యాకెట్ లలో పంపిణీ చేస్తున్నారు. మైకు ప్రచారం చేయడంతో ఇంటింటికి ఎంతోకొంత కవర్లలో తమ తమ గుర్తులను పెట్టి పంపిణీ చేస్తున్నారు. ప్రతిష్టాత్మక పోటీలలో 5000 కూడా పంపిణీ చేస్తున్నట్లు చర్చలు కొనసాగుతున్నవి. ఓటర్లను తమ వైపు మలుపుకునేందుకు విపరీతమైన ప్రయత్నం చేస్తున్నారు. వలస ఓటర్లు ఇప్పటికే గ్రామాలకు తమ ఓటును వినియోగించుకునేందుకు వచ్చేస్తున్నారు. కొంతమంది ముందుగానే వచ్చారు. గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు కొనసాగుతుంది. మండల పరిధిలో 21 గ్రామ పంచాయతీలలో 194 పోలింగ్ కేంద్రాలు 800 మంది సిబ్బంది పాల్గొంటున్నట్లు ఎన్నికల అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ప్రజలు ఓటర్లు ఈ ఎన్నికల్లో ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని ఎస్ఐ హరిత ప్రజలను కోరారు.

## 19 నుండి నిరవధిక సమ్మె

**ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు**




**ప్రజాపక్షం/కల్లూరుః** గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న కల్లూరు మున్సిపల్ ఉద్యోగుల జీతాలను 18వ తారీకు వరకు చెల్లించిన యెడల ఈనెల 19వ తారీఖు నుండి నెరవధిక సమ్మె చేయనున్నట్లు ఏఐటియుసి ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు వెల్లడించారు. ఆరు నెలల పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ మున్సిపల్ కార్మికులు మున్సిపల్ కార్యాలయం నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట బైఠాయించి ధర్నా నిర్వహించారు.. ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా రామాంజనేయులు హాజరై మాట్లాడుతూ 27 మే 2025వ తేదీన మేజర్ గ్రామపంచాయతీగా ఉన్న కల్లూరు తో పాటు మరో ఏడు గ్రామాల్లో చేర్చుకొని మున్సిపాలిటీగా నూతనంగా మార్చారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఇదే సందర్భంలో ఖమ్మం పక్కన ఉన్న గ్రామపంచాయతీని కూడా మున్సిపాలిటీగా మార్చారని మున్సిపాలిటీ అయిన రెండు నెలలకే వారికి జీతం విడుదలైందని కానీ ఆరు నెలలు కావస్తున్న కల్లూరు మున్సిపల్ ఉద్యోగులకు జీతాలు ఎందుకు విడుదల కావడం లేదో అర్థం కావడం లేదన్నారు. కేవలం అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇలా జరిగిందని తాము భావిస్తున్నామని ఈనెల 18వ తేదీ వరకు జీతాలు మంజూరు చేయని యెడల 19వ తారీకు ఉదయం తెల్లవారుజామున 5 గంటల నుండి నిరవధిక సమ్మె నిర్వహిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. ఇందుకు సంబంధించిన నోటీసును డిసెంబర్ రెండవ తేదీనే మున్సిపల్ కమిషనర్ కు అందించామని, ఈ నెల 10వ తేదీన తహశీల్దార్ దృష్టి కూడా తీసుకువెళ్లినట్లు ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఇంత వరకు అధికారుల్లో ఎటువంటి స్పందన కనపడలేదని తద్వారానే నిరవధిక సమ్మె చేయనున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలిపారు.ఈ రెండు రోజుల వ్యవధి లో అధికారుల స్పందించి జీతాల విడుదల చేయడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు వేము రాంబాబు, జిల్లా నాయకులు దామాల దయాకర్, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాప్ అండ్ ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ కల్లూరు మున్సిపాలిటీ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సయ్యద్ వజీర్ మియా, ఓడల కృష్ణమూర్తి, సహాయ కార్యదర్శులు చింతపల్లి శీను, సుధాకర్, యశోద, ఉపాధ్యక్షులు నల్లగట్ల చిన్నా, వేము చార్లెస్, మోదుగు సీతమ్మ, లక్కినేని ప్రవీణ్, అంజలి, కోశాధికారి కంభంపాటి ప్రకాష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ జినుగు మణిరాజ్, సభ్యులు జగదీష్, గోపయ్య తదితరులు పాల్గొన్నారు.